అత్యవసర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

అత్యవసర విధులలో పాల్గొనే సిబ్బందికి అత్యవసర సర్వీసెస్ కేటగిరీ కింద పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు డిఆర్‌డిఎ పిడి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఆనంద్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ మీటింగ్ హాల్‌లో పోస్టల్ బ్యాలెట్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రాసెస్ లో భాగంగా, పోలింగ్ రోజున 33 అత్యవసర విభాగాల సిబ్బందికి సర్వీసెస్ కేటగిరీ కింద పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యవసర సర్వీసుల శాఖల నోడల్ అధికారులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేశామని తెలిపారు. అందరూ సకాలంలో పోస్టల్ ఓటు అవకాశమైన సిబ్బంది వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో ఈనెల 10 లోపు సమర్పించాలని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిఒ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించాం ఆశీర్వదించండి

సిద్ధం సభలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

- ఏ గ్రామానికెళ్లినా అభివృద్ధి కనిపిస్తుంది
- మదనపల్లి మేమంతా సిద్ధం సభలో జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

సుపరిపాలన అందించామని, ఏ గ్రామానికి వెళ్లిన తమ ప్రభుత్వ అభివృద్ధి తెలుస్తుందని మరో సారి నన్ను ఆశీర్వదించండని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మదనపల్లి టిప్పు సుల్తాన్ మైదానంలో మేమంతా సిద్ధం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామని, అందుకే ప్రజల వద్దకు వెళ్లి తన పార్టీ అభ్యర్థులకు తనకు ఓటు వేసి గెలిపించి తనను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ప్రతిపక్షాలు తనను వివిధవిధాలా ఎదుర్కొనలేక అందరూ కలిసి ఓటమిగా అధికారం కోసం గుంపులుగా జతకట్టి ప్రజలపైకి వస్తున్నారని వీరిని తరిమి కొట్టండని పిలుపునిచ్చారు. ఓటు అడిగే హక్కు చంద్రబాబు నాయుడుకు కూటమి అభ్యర్థులకు లేదని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న వ్యక్తిగా తనపై బాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో ముకుమ్మడిగా దాడి చేస్తున్నారన్నారు. 58 నెలల పరిపాలన తర్వాత జరుగుతున్న యుద్ధానికి మనమంతా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఒక్క పథకం గుర్తురాని సిఎం చంద్రబాబుపేరుకు పెట్టుబడిదారులకు జరిగే కురుక్షేత్రంలో 175 అసెంబ్లీ సీట్లు, 25 పార్లమెంట్ స్థానాలు వైసిపి కైవసం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 2019 చారిత్రత్మక తీర్పులో ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చింది మన ప్రభుత్వమన్నారు. కులం మతం జాతి పార్టీ తేడా చూడకుండా అందరికీ సమానంగా తమ బిడ్డ సంక్షేమ పథకాలు మీ ఇంటకి చేర్చి ఉంటే తనను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అధికారం కోసం తోడేళ్ల గుంపులుగా మీ దగ్గరికి వస్తున్నాయని తెలిపారు. జెండాలు జతకడంతో పాటు తప్పుడు మేనిఫెస్టో మరో మారు మోసం చేయడానికి మూడు పార్టీలు ఏకమై తమ బిడ్డపై పోటీ పడుతున్నాయని చెప్పారు. ప్రజలకు ఈ ఐదు సంవత్సరాలలో మంచి చేశామని అందుకే తమ అభ్యర్థులు స్వచ్ఛందంగా ఓట్లు అడిగే ధైర్యం సాహసం ప్రతి గడప ముందు ప్రజలు అడిస్తున్నారని తోసేతో అక్కచెల్లెల దీవెనతో ముందుకు సాగు తున్నారని తెలిపారు. చంద్రబాబు మళ్లీ జిత్తుల మారి మాటలతో దత్తపుత్రుడు ఒకవక్కల బిజెపి పార్టీ మరోవక్కల కుటుంబం ఏర్పడి ఆరుంధతి సినిమాలోని పశుపతి లాగా అధికారం కోసం గర్జిస్తున్నారన్నారు. రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి ముస్లింలు ఆర్థికంగా విద్యాపరంగా ముందుకు సాగించాలని అప్పట్లో మైనార్టీల వైపు ఉన్న ప్రభుత్వమే మా ప్రభుత్వమన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులు గాలేరు-నగరి, హంద్రీ-నీవా ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి తిరిగి ఒక సూట్ కేస్ తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. కరోనాలో ఇతను ఎక్కడున్నాడో ఇక్కడి ప్రజలకు తెలియదని చెప్పారు. అలాంటివారు మరోసారి అధికారం కోసం 10 సంవత్సరాల తర్వాత ప్రజల ముందుకు రావడం గమనార్హమన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన తనకు రైతుబిడ్డగా ప్రభుత్వ ఉద్యోగిగా తనకు ప్రజల పట్ల పూర్తి విశ్వాసం ఉందని అంతేకాకుండా ప్రజాసేవ చేసేందుకు కోసం తనకు మదనపల్లె అభ్యర్థిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ కిరణ్, ఎపిఎండిసి చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలని కోరుతున్న జగన్

టిడిపిపై బురదజల్లడానికి సిగ్గుండాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ఆపి వైసిపి నాయకులు టిడిపిపై బురదజల్లడానికి సిగ్గుండాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ద్వారకా నగర్‌లోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పింఛన్ల పంపిణీ ప్రారంభించింది టిడిపినే అని గుర్తు చేశారు. రూ.3వేలు ఇస్తామన్న జగన్ హామీ నిలబెట్టుకున్నారా, 5 ఏళ్లకు రూ.1000 పెంచి, విద్యుత్ వినియోగంపై తిరిగి ఇచ్చింది రాబట్టుకోవడం ఈ ప్రభుత్వానికి చెల్లిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేల జీతాలకు కొదవలేదని, పెన్షన్లు ఇచ్చేందుకు ఆటంకం ఏమిటని ప్రశ్నించారు. పెన్షన్లపై వైసిపి దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నిలిచిన పెన్షన్ డబ్బులతో కలిపి నాలుగు వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి మాట్లాడుతూ వైసిపి అనేక అపోహలు సృష్టిస్తుందని, కాంట్రాక్టర్లకు ఖజానా దోచిపెట్టి అవ్వ, తాతలకు అన్యాయం చేస్తారా అని వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాలంటరీలు, సచివాలయ సిబ్బంది, ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసినా పాల్గొన్నారని విమర్శించారు. డిప్యూటీ సిఎం పింఛన్ల నిలుపుదల విషయంలో టిడిపిపై విష ప్రచారం సోషల్ మీడియాలో నమ్మించేలా డ్రామాలాడుతున్నారని వాపోయారు. సైన్ బోర్డులకు అనుమతులు తీసుకునే ప్రకటనలు ఏర్పాటు చేస్తే వాటిని చింపే పనిలో ఉన్నారని విమర్శించారు. సిసి పుటేజీలో నిజాలు బయటికి తీసి, వారిపై క్రిమినల్ కేసులు పెట్టిస్తామని హెచ్చరించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అవ్వ, తాతలకు రూ.3000 పెన్షన్ ఇస్తానని ఎన్నికల ముందు చెప్పి జగన్, అధికారంలోకి రాగానే దశలవారీగా పెంచి ఇచ్చారని, టిడిపి అధికారంలోకి రాగానే నేరుగా ఇండ్ల వద్దనే అవ్వ ,తాతలకు పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. దివాలా తీసిన వైసిపి ప్రభుత్వం ఎన్నికల్లో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. సమావేశంలో నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, జయ శేఖర్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

ప్రజాశక్తి- కడప అర్బన్

అమర వీరుల త్యాగం నిత్య స్మరణీయమని యోగివేమన విద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి అన్నారు. భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, వైవీయూ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎన్.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఎంసిఎ విభాగంలో 'షహీదీ దివాస్'ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి దీక్ష, దక్షతల వల్లనే మన మంతా స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. దేశ సైనికులను గుర్తు చేసుకుని వారికి నివాళులు అర్పించారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల చేత డాక్టర్ ఎన్. వెంకట్రామిరెడ్డి 'దేశానికి నా తొలి ఓటు' అంటూ యువతతో ప్రతిజ్ఞ చేయించారు. 250 మంది వాలంటీర్లు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఓటు హక్కు పై ఓటర్ల అవగాహనపై ర్యాలీ చేశారు.

రేపటి వరకు దరఖాస్తు గడువు పెంపు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో డిగ్రీ, పీజీ ,పి. హెచ్.డి పట్టాలు పొందడానికి దరఖాస్తు స్వీకరణ గడువును మార్చి నెల 30 నుంచి ఈ నెల 4 వరకు పొడిగించినట్లు విసి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 8 తేదీ వరకు కొనసాగుతుందన్నారు. విద్యార్థుల అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటిదాకా వివిధ డిగ్రీల పట్టాల కోసం 11,725 మంది దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ భవన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కడప

మజ్జిగను పంపిణీ చేస్తున్న విద్యుత్ ఎస్ఇ రమణ

జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ, కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కడప విద్యుత్ భవన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ చేతుల మీదుగా ప్రారంభించారు. వేసవిలో చలివేంద్రం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. తీర్చేందుకు మంచినీటితో పాటు మజ్జిగను కూడా అందజేశారు. మంచినీటితో పాటు మజ్జిగ కూడా చలివేంద్రంలో ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు. రోజురోజుకు ఎండలు తీవ్రత పెరుగుతూ పోతున్నాయని, ఈ మండే ఎండల్లో గుక్కెడు నీళ్ల కొండంత ఉపశమనం ఇస్తుందన్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా పొట్టకూటికోసం ప్రజలు బయటికి రాక తప్పదు అన్నారు. నీళ్ల కొనలేని స్థోమత లేని వారు కొందరు ఉంటారు, వీరందరి కోసం మాన వతా దృక్పథంతో తమ కార్యాలయాల వద్ద వీలైనంతవరకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. నీరు లేకపోతే జంతువులు, పక్షులు చనిపోతాయని పేర్కొన్నారు. వాటి కోసం మన గృహ పరిసరాల్లో నీటి వసతులు ఏర్పాటు చేసి మానవతను చాటుకోవాలని తెలియజేశారు.

నవలా దేశపు మహారాణి 'యద్దనపూడి'

ప్రజాశక్తి - కడప అర్బన్

యద్దనపూడి సులోచనారాణి 1964లో సెక్రటరీ నవలతో రచన ప్రారంభించి 80 పైగా నవలలు రాసి నవలా దేశపు మహారాణిగా కీర్తినందుకున్నారని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. యద్దనపూడి సులోచనారాణి 84వ జయంతి పురస్కరించుకుని మంగళవారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో సాహిత్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదట సులోచన రాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 1970-80 మధ్యకాలంలో సులోచన రాణి ఎంతోమంది అభిమానుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఆమె రచనల కోసం పాఠకులు అనునిత్యం ఎదురు చూసేవారని, ఆలుమగల మధ్య ప్రేమలు, కుటుంబ కథనాలు రాయడంలో తనకు సాటి లేరని నిరూపించుకున్నారని చెప్పారు. ఆమె తన నవలల్లో స్త్రీలు స్వతంత్రంగా ఆలోచించాలని, ఆర్థిక స్వేచ్ఛతో పాటు మానసిక స్వేచ్ఛ కూడా ఉండాలని ఆశించారని పేర్కొన్నారు. నాయికలకు ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం ఎక్కువని అన్నారు. ఆమె నవలలు చదివిన పాఠకులు ఎంతోమంది నవల రచయిత్రులుగా మారారని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ఆమె రాసిన మీనా, జీవన తరంగాలు, ప్రేమలేఖలు, బంగారు కలలు, ఆత్మగౌరవం, ఆత్మీయులు, రాధాకృష్ణ, మొగలిరేకులు, చండీప్రియ, సెక్రటరీ మొదలైనవి సినిమాలుగా రూపొందించబడ్డాయని తెలిపారు. ఆమె రాసిన రుతురాగాలు 1996 నుంచి 1999 వరకు దూరదర్శన్ సప్తగిరి ఛానల్ లో 450 భాగాలుగా ప్రసారమైందని చెప్పారు. కార్యక్రమంలో రామనపల్లె శంఖర్, కె. ఓబులేసు, బాలఓబయ్య, గురివిరెడ్డి, పుల్లయ్య, గంగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

యద్దనపూడి సులోచనారాణి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రచయితలు

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

- వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో ఆరు అసెంబ్లీలకు ప్రకటన
- కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల

వై.ఎస్. షర్మిల
కడప పార్లమెంట్ అభ్యర్థి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని కడప పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థా నాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మంగళవారం పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల వేంపల్లి మండలం ఇడుపులపాయలోని వైఎస్ ఆర్ ఘాట్ దగ్గర ఐదు పార్లమెంట్, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు వెల్లడించారు. మిగిలిన స్థానాలకు రెండు, మూడు రోజుల్లో ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా బద్వేలు (ఎస్‌సి), రైల్వేకోడూరు (ఎస్‌సి), రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కడప పార్లమెంట్‌కు వైఎస్.షర్మిల పేరును అధిష్టానం ప్రకటించింది. రాజంపేట పార్లమెంట్‌కు ఎవరి పేరును ప్రకటించలేదు. కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల, రాజంపేట అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

బద్వేలు అసెంబ్లీకి ఎన్‌డి.విజయజ్యోతి పేరును అధిష్టానం ప్రకటించింది. ఆమె 2014లో టిడిపి తరపున పోటీ చేసి మూడు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో టిడిపి టికెట్టు రాకపోవడంతో అప్పుడు ఇండి పెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. సుమారు మూడు వేల ఓట్లు పొందారు. 2009లోనే కాంగ్రెస్ టికెట్‌కు పోటీ పడగా అప్పట్లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కమలమ్మకు టికెట్ ఇచ్చారు. మళ్లీ ఆమెకు కాంగ్రెస్ టికెట్ రావడం పట్ల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైల్వేకోడూరు అసెంబ్లీకి గోశాల దేవిని అధిష్టానం ప్రకటించింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆమె 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలనే ధీమాతో ఆమె రెండోసారి ఎన్నికల బరిలోకి దిగారు. రాయచోటి అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు షేక్ అల్లాబకష్ పేరును పార్టీ ప్రకటించింది. 35 సంవత్సరాలుగా ఆయన పార్టీలోనే వివిధ రకాల పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షులుగా ఆయన పనిచేస్తున్నారు. తంబళ్లపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా ఎం.ఎన్.చంద్రశేఖర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. 2014, 2019 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. మూడోసారి కూడా ఆయన అవకాశం కల్పించింది. పీలేరు అసెంబ్లీకి ప్రముఖ న్యాయవాది, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఈయన కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కూడా వ్యవహరించారు. మదనపల్లె అసెంబ్లీకి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. మల్లెల ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వైసిపి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అప్పట్లో ఆయన టికెట్ దక్కలేదు. చివరకు ఆయనకు కాంగ్రెస్ టికెట్ దక్కింది.

(ప్రజాశక్తి-బద్వేలు/రైల్వేకోడూరు/మదనపల్లె/రాయచోటి/పీలేరు/తంబళ్లపల్లె)

ఎన్.డి. విజయజ్యోతి
బద్వేల్

గోశాల దేవి
రైల్వేకోడూరు

షేక్. అల్లాబకాష్
రాయచోటి

ఎం. పవన్‌కుమార్‌రెడ్డి
మదనపల్లె

బి. సోమశేఖర్‌రెడ్డి
పీలేరు

ఎం.ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి
తంబళ్లపల్లె

చిన్నాన్న కోరిక మేరకే ఎంపీగా పోటీ

- పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - వేంపల్లె/కడప

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి చిన్నాన ఆకరి కోరిక నన్ను ఎంపీగా చూడాలని ఉండేదని, ఆయన కోరిక మేరకే కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. మంగళవారం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పించారు. అనంతరం షర్మిల విలేకరులతో మాట్లాడుతూ చిన్నాన్న తనను ఎంపీగా పోటీ చేయమని ఎందుకు చెప్పారో నాకు అర్థం కాలేదని తెలిపారు. ఇవాళ అర్థమైందన్నారు. నా చెల్లి సునీత న్యాయం కోసం గడప గడపకూ తిరుగుతోందని చెప్పారు. అయినా ఆమెకు న్యాయం జరగలేదన్నారు. న్యాయం కోసం ఎక్కని మెట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హత్యా రాజకీయాలకు విరుద్ధమని చెప్పారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్ బిడ్డగా తాను నిలబడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం నాకు సులువైంది కాదని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ నా అనుకున్న వాళ్ళను అందరినీ నాశనం చేశాడని తెలిపారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడన్నారు. కడపలో ఎంపీ అభ్యర్థిగా వివేకాను హత్య చేసిన వాళ్ళకే సీట్ ఇచ్చాడని తెలిపారు. అవినాష్‌రెడ్డిని వెనకేసుకు వస్తున్నాడని తెలిపారు. మళ్ళీ అవినాష్‌రెడ్డికి కడప సీటు ఇవ్వడం తట్టుకోలేక పోయానన్నారు. ఒక హంతకుడు పార్లమెంట్‌లోకి వెళకూడదనే పోటీకి సిద్ధమయ్యానన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో రావాలని కోరారు. విభజన హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని చెప్పారు.

వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పిస్తున్న షర్మిల, విజయమ్మ

వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన షర్మిల

ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం హైదరాబాద్ నుండి కడప ఎయిర్ పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో వచ్చిన షర్మిలకు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం షర్మిల కడప ఎయిర్ పోర్ట్ నుండి రోడ్డు మార్గం ద్వారా 3.30 గంటలకు ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలితో కలిసి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పించి సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి పూల మాలలు వేశారు. కాంగ్రెసు పార్టీ తరపున కడప పార్లమెంటు బరిలో దిగుతున్న షర్మిలను తల్లి విజ యమ్మ విజయం సాధించాలని ప్రార్థన చేసి ఆశ్వీరాదం చేశారు. వైఎస్ ఆర్‌కు నివాళులర్పించిన వారిలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, రఘు వీరారెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తుల సిరెడ్డి, జెడి శీలం, జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నంది క్కోటురు ఎమ్మెల్యే ఆర్థర్, నెల్లూరు డిసిసి అధ్యక్షుడు దేవ నాథ్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసులురెడ్డి, బద్వేలు అభ్యర్థి విజయజ్యోతితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో..

కడప నగరంలోని అమీన్ ఫంక్షన్ ఫ్యాలెస్‌లో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు సలావుద్దీన్, నజీర్ అహ్మద్, దాదావల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు షర్మిల హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిమ్ నాయకులతో కలిసి ప్రార్థనలు చేశారు. ప్రజలందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. మతతత్వ పార్టీ అయిన బిజెపిని ఓడిస్తేనే ముస్లిం మైనార్టీలకు, క్రిస్టియన్లకు అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, సిపిఐ నాయకులు జి. చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. అనంతరం కడన నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న జమాయతే పులిమా హింద్ సంస్థ ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సంస్థ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న షర్మిల, ఇండియా వేదిక నాయకులు

నగరంలో కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి కడప అర్బన్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మంగళవారం నగరంలోని వన్ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, ఆర్టీసీ బస్ స్టాండ్, పూసల వీధి రహదారుల గుండా సిఎస్ఐ బ్రౌన్ ఆర్చ్ వరకు ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతి భద్రతలను కాపాడడానికి కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో వన్ టౌన్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, రంగస్వామిపాల్గొన్నారు.

ప్రతి కూలీకి పని కల్పిస్తాం : ఎపిఒ

బి. కోడూరు : మండలం పరిధిలోని పది పంచాయతీల్లో ఉన్న అన్ని గ్రూపులకు ఈనెల 1 నుంచి వంద రోజులు పని కల్పిస్తున్నామని, గ్రూపు మస్టర్‌లో పేరు నమోదు చేసుకున్న ప్రతి కూలీకి పని కల్పిస్తామని ఎపిఒ రాజా సాహెబ్ తెలిపారు, ఆయన మున్నెల్లి గ్రామపంచాయతీలోని రాజుపాలెం చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఒక్క కూలీకి ఈ సంవత్సరం నుంచి రూ. 300 కూలి వేతనం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ప్రతికూలీ పనిచేస్తున్న సమయపాలన కచ్చితంగా పాటించి ముఖ హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. పనిచేసే పరిసర ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు ఏదైనా తీవ్ర అస్వస్థతకు గురి అయినట్లయితే వెంటనే వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్టుద్వారా ఒఆర్ఎస్, ఏవైనా అనుకోని గాయాలు తగిలితే సంబంధిత వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మండలంలో 5 ఎకరాల విస్తీర్ణం కలిగి ననన్నకారు రైతులకు అర్హతను బట్టి వారికి హార్టికల్చర్ ద్వారా నిమ్మ, మామిడి, సపోటా, దానిమ్మ వంటి పండ్ల తోటలు ఏర్పాటకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. రైతు ఆధార్ కార్డ్. బ్యాంక్ అకౌంటు భూమీ వన్ బి నకలు ఉపాధి హామీ కార్యాలయంలో సమర్పిస్తే పరిశీలించి వారికి పండ్ల మొక్కలు, ఎరువులు అందించడమే కాకుండా ఆ మొక్కలను పెంచుకున్నందుకు లేబర్ ఛార్జీలు కూడా చెల్లిస్తామని తెలిపారు



అడుగంటిన జలాలు.. ఎండుముఖం పట్టిన పంటలు

ప్రజాశక్తి - ఖాజీపేట

గతేడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురవక పోవడంతో ప్రస్తుతం తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోంటున్న పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. చెరువులు, కుంటలు, నదుల్లో చుక్క నీరులేదు. భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయాయి. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ మోటర్ల ద్వారా అరకొరగా పంటలు సాగు చేశారు. దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతోపాటు రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించింది. ఎకరా పొలంలో నాలుగు నుంచి ఐదు పుట్ల ధాన్యం కాపు కొచ్చింది. వరి ధాన్యం పుట్టి (8బస్తాలు) ధర రూ.16,000 నుంచి రూ.20 వేల వరకు కొనసాగింది. ఎలాగో ఖరీఫ్ సీజన్ గట్టెక్కింది. రబీలో కూడా మంచి దిగుబడులు, ధరలు వస్తాయని ఆశించిన రైతులు వరి పంటను ఎక్కువగా సాగు చేశారు. వ్యవసాయ మోటర్ల ద్వారా పంటలు సాగు చేసుకోవచ్చన్న రైతు ఆశలు ఆవిరి అయ్యాయి. భూగర్భ జలాలు ఇంకిపోవడంతో మోటర్లలో చుక్క నీరు లేకపోవడం వల్ల సాగు చేసిన పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతు కళ్లెదుటే చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. మండలం వ్యాప్తంగా కూనవారిపల్లె, నాగపట్నం, కొత్తపేట, బి.కొత్తపల్లె, నాగసానిపల్లె, తవ్వారిపల్లె తదితర గ్రామాల్లో పంటలు పూర్తిగా ఎండు దశకు చేరుకున్నాయి. వరి, అరటి, వేరుశనగ, నువ్వు వంటి పంటలు సాగు చేశారు. వ్యవసాయ మోటార్లలో జలాలు ఇంకిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కూనవారిపల్లె వద్ద ఎండు స్థితిలో ఉన్న అరటి పంట

నాగపట్నం వద్ద వ్యవసాయ బోర్లలో నీరందక ఎండిపోయిన వరి

జగన్ పాలన దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలపరిధిలోని గూడెంచెరువు గ్రామంలో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సుధీర్‌రెడ్డి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమయ్యారు. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని, మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానన్నారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గూడెంచెరువు సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, భర్త వెంకట రమణ, నాగేశ్వరరెడ్డి, ఎంపిటిసి లక్ష్మీదేవి, పాల శంకర్, సంజీవ్‌కుమార్ పోచిరెడ్డి, బడిగింజల చంద్రమౌళి పాల్గొన్నారు.

గూడెంచెరువులో ప్రచారం చేస్తున్న సుధీర్‌రెడ్డి

పలు కుటుంబాలు వైసిపిలో చేరిక

మైలవరం మండలం ఎం.కంబాలదిన్నె గ్రామానికి చెందిన సోమనాథుడు, జట్టీ లాజర్, రెజెంతుల రవికుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైసిపిలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర, ఆంజనేయులు, వెంకటేష్, రామచంద్రుడు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలి

- రైతు సేవా సమితి నాయకుడు ఎవి.రమణ

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణంలోని సరస్వతిపేట నుండి నాలుగు రోడ్ల మీదుగా నంద్యాల హైవే రోడ్డు వరకు ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఆర్అండ్‌బి అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షుడు ఎవి రమణ కోరారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద తెల్లని గీతలు, రెడ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాలు, ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్పీడ్ బ్రేకర్లు సూచించే విధంగా ఆర్అండ్‌బి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ మేరకు మంగళవారం ప్రొద్దుటూరు ఆర్అండ్‌బి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి పనులు చేయలేమని చెప్పారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రామ్మోహన్, వెంకటేశ్వర్లు, నాగరాజు, షామీర్, డిఆర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వైభవం.. శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని నూతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అనంతపురానికి చెందిన బాలాజీ శర్మ బృందంచే కల్యాణం జరిపించారు. 41 రోజులు మండల ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అన్నప్రసాద వినియోగం చేపట్టారు. సాయంత్రం స్వామివార్లను ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

నిబంధనలు పాటించని ప్రయివేట్ పాఠశాలలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

గత నెల 17వ తేదీ నుండి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నా.. జిల్లాలో ఉన్న ప్రయివేట్ పాఠశాలలు ఇంత వరకు దాన్ని ఆచరణలో చూపడం లేదని ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ, భాష్యంలో ఉదయం స్కూల్ నిర్వహించి, మధ్యాహ్నం నుండి సాయంత్రం 6గంటల వరకు అడ్మిషన్ల నిమిత్తం నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇది చట్టవిరుద్ధమైన చర్య అని తెలిసినప్పటికీ విద్యాధికారులు స్పందించడం లేదన్నారు. సోమవారం కృష్ణా జిల్లా నందిగామలో స్వరూపరాణి అను టీచర్ మండుటెండలో ప్రచారం నిర్వహిస్తూ వడదెబ్బతగిలి మృతి చెందారన్నారు. ఇందుకు యాజమాన్యం, విద్యాశాఖాధికారులు బాధ్యత వహించాలన్నారు. మరోవైపు బడ్జెట్ స్కూల్స్ అని చెప్పుకునేవారు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పిల్లలకు స్టడీ అవర్స్ పెట్టి అటు విద్యార్థులకు అందులో పనిచేసే ప్రయివేట్ టీచర్లుకు ద్రోహం చేస్తున్నారన్నారు. తమ చావులకు బాధ్యత వహించని యాజమాన్యాలకు తమ ద్వారా చట్టవిరుద్ధమైన ప్రచారం నిర్వహించుకునే హక్కు వారికి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రాజుకోరారు.

లింగ నిర్ధారణ చట్టవిరుద్ధం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, ఆ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, అందుకు సహకరించిన వారికి చట్టప్రకారం శిక్షలు తప్పవని డాక్టర్ నల్లబల్లి హిమబిందు హెచ్చరించారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (సిర్డ్స్) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైయంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిసిపియన్‌డిటి చట్టం 1994పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కూతురంటే భారం కాదన్నారు. ఆడ, మగ పిల్లలిద్దరూ ఒక్కటేనని తెలిపారు. గర్భస్రావం తల్లి ప్రాణానికి హానికరమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

ప్రజలతో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్

ప్రజాశక్తి - చాపాడు

టిడిపి అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాల భూపేష్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో మంగళవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వం అమలు చేసే పథకాల గురించి వివరించారు. అధికారంలోకి రాగానే దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందిస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి రూ.15వేలు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. యువగళం నిధి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్ర, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాచనూరు సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి మునిశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ గురివిరెడ్డి, మాజీ సర్పంచ్ రజనీకాంత్, నాయబ్ రసూల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి నాగరాజు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు అందివాలన్నారు. టిబికి సంబంధించి ప్రతినెల ఐదు మందికి గళ్ల పరీక్షలు చేయించాలన్నారు. నిర్ధారణ అయినవారిని ఎంఎల్‌హెచ్‌పిలు తప్పకుండా విజిట్ చేస్తూ, వారికి సంబంధించిన కార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. పిహెచ్‌సిలో ప్రతి నెల 8కి తగ్గకుండా ప్రసవాలు చేయించాలన్నారు. అనీమియా, హై రిస్క్ ఉన్నవారిని గుర్తించి వారికి తగిన ఐరన్ టాబ్లెట్లు, సరైన ఆహారం, అంగన్వాడీలో పౌష్టికాహారం తీసుకునేలా, ఆశాలు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే లెప్రసీ, హెచ్ఐవి గుర్తించి మందులు అందేలా చూడాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో తప్పనిసరిగా గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు, పెళ్లికి ముందు గర్భం దాల్చడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిహెచ్‌సి లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మల్లేష్, డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి, సిహెచ్ఒ మహాదేవ యాదవ్, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, నారాయణరెడ్డి, రమేష్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఆశాలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్యాధికారి నాగరాజు

పెన్షనర్లపై చంద్రబాబుకు ఎందుకింత కక్ష

ప్రజాశక్తి - మైదుకూరు

పేద పెన్షనర్లపై చంద్రబాబుకు ఎందుకు ఇంత కక్ష సాధింపు అని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు బాగుపడడం చంద్రబాబుకు ఇష్టం లేదా అని పేర్కొన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్లను వాలంటీర్లు పంపిణీ చేస్తూ ఉన్నారని కడుపు మంట మండిన చంద్రబాబు నేడు వారికి అందకుండా చేశారన్నారు. టిడిపి కూటమితో సగం దెబ్బతిందని, పెన్షనర్లతో మరో దెబ్బ తగిలిందని పేర్కొన్నారు. ప్రజలు సీజనల్ పొలిటీషియన్స్‌ను నమ్మరని తెలిపారు. టిడిపి వారు కనీసం 20 శాతం గ్రామాలైనా తిరగారా అని ప్రశ్నించారు. కేవలం ప్రలోభాలతో కాలం గడుపుతున్నారన్నారు. జన్మభూమి కమిటీ పరిపాలన కావాలా.. ప్రజల వద్దకే పాలన కావాలా అనేది ప్రజలకు బాగా తెలుసునన్నారు. తెలుగుదేశం పార్టీకి బేస్ క్యాడర్ లేదన్నారు. వైసిపికి ప్రతి గ్రామంలో నాయకులు, సర్పంచ్, ఎంపిటిసిలు ఉన్నారన్నారు. సమావేశంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, వ్యవసాయ శాఖ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

పింఛన్లతో ఓట్లాట మొదలు పెట్టిన చంద్రబాబు : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : అవ్వాతాతలు, విభిన్నప్రతిభావంతులు, వితంతువులకు ప్రతినెల 1వ తేదీన అందే పింఛన్లతో చంద్రబాబు ఓట్లాట మొదలు పెట్టారని ఎమ్మెల్యే రాచముల్లు ప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కన్న ముందు ఏ బడిలోనో, గుడిలోనో నిర్దేశిత సమయం లేకుండా నిస్సహాయులను పలు ఇబ్బందులు పెట్టి ఫించన్ ఇచ్చేవారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఖచ్చితంగా ప్రతి నెల ఒకటో తేదీన వాలంటీర్ల ద్వారా వారి ఇంటి వద్దనే ఇస్తూ వచ్చారన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి తూట్లు పొడవాలని స్వార్ధపూరిత ఆలోచనలతో చంద్రబాబు ఈ సేవల నుండి వాలంటీర్లను దూరం చేశారన్నారు. జగన్ సంస్కరణల వల్ల చంద్రబాబు జ్వరం వస్తోం దన్నారు. ప్రతి నెల ఠంఛన్‌గా వచ్చే పింఛన్ నెలలో ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి చంద్రబాబు వల్ల నెలకొందని తెలిపారు. అయినా రెండు నెల లు ఓపిక పడితే జులై నుండి జగన్ పాలన మళ్లీ వస్తుందని తెలిపారు.

తొమ్మిది మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయితీ పరిధిలోని 6వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఆ మేరకు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యకు తన కార్యాలయంలో వాలంటీర్లు రాజీనామా ప్రతులను అందజేశారు. రాజీనామా చేసిన వారిలో కళ్యాణి, గౌసియా, భాను, అరుణ కుమారి, లక్ష్మి దేవి, రాజేశ్వరి, అపర్ణ, షబానా, కుమారి ఉన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మళ్లీ ఆయననే సిఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప తెలిపారు. మంగళవారం వారు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఈ పథకాల మళ్లీ అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలన్నారు. పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ఒక ఓటు ఎమ్మెల్యేగా జగన్‌కు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి వేయాలని వారు ప్రజలను కోరారు. ముందుగా రంగనాథ స్వామి దేవస్థానంలో చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్‌ఛార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్ బాబు, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, చెన్నారెడ్డి, సోపాల వీర, వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ తోటంశెట్టి హరికృష్ణ, నాయకులు ఉన్నారు.

భారీగా వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పలు గ్రామాల నుంచి వైసిపి కార్యకర్తలు మంగళవారం టిడిపిలో చేరారు. కడప టిడిపి పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఆధ్వర్యంలో సింహాద్రిపురంలోని పార్టీ కార్యాలయంలో చేరారు. వీరికి నాయకులు పార్టీ కండువా చేసి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక రాక్షస పాలన నడుస్తోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం అహోబిలం, సుంకేసుల, అంకాలమ్మ గూడూరు, కోరగుంటపల్లి, సింహాద్రిపురం గ్రామాల వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరినవారిలో సుంకేసుల గ్రామానికి చెందిన పల్లెటి నాగభూషణరెడ్డి, గజ్జల మోహన్‌రెడ్డి, చవ్వ రంగారెడ్డి, కేశవరెడ్డి, చవ్వ రవీంద్రనాథ్‌రెడ్డి, వీరాపురం గోవర్ధన, ఓబులాపురం కృష్ణయ్య, చింతకుంట్లపల్లి నాగయ్య, ఇరుపాపురం నాగార్జున ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు కృషి చేయాలని బీటెక్ రవి, భూపేష్‌రెడ్డి కోరారు. పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జిలకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు జోగిరెడ్డి, భరత్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవితేజరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో రవి, భూపేష్‌రెడ్డి

ప్రచారంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి పుట్టా సుధాకర్ యాదవ్‌తోనే సాధ్యమని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపికే పట్టం కట్టాలని జిల్లా ముస్లిం మైనారిటీ సంయుక్త కార్యదర్శి కమలాపురం గౌస్ మొహిద్దీన్ కోరారు. మంగళవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని రెయిన్‌లో పాఠశాల వీధిలో బాబు ష్యూరిటీ..భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలు, మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ ఇర్ఫాన్, సయ్యద్ సంషీర్, సిద్దారం మహబూబ్ బాషా, షేక్ గౌస్ లాజం పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మైనారిటీ నాయకులు

5వ వార్డు వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి - మైదుకూరు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు పట్టణంలోని 5వ వార్డు సచివాలయంలో వార్డు వాలంటీర్‌గా పని చేస్తున్న మూల్లె శ్రీనివాసులరెడ్డిని తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మియా మంగళవారం తెలిపారు. గత నెల 30వ తేదీ వార్డు వాలంటీర్ అధికారిక సచివాలయం గ్రూపులో పింఛన్ల గురించి పోస్ట్ చేశారన్నారు. అధికారిక గ్రూపులలో పింఛన్ సమాచారం పోస్ట్ చేయడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడంతో అతనిని వాలంటీర్ నుండి తొలగించామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 1066/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, NESCO Branch, Kadapa. **...Plaintiff**

Vs

1. Thummala Ravi Prakash Reddy, S/o T.Malla Reddy, Hindu, aged about 34 years, Rice Business, residing at D.No.6/555-3 (now D.No.42/555-3), Sankarapuram, Kadapa City.
2. Thummala Malla Reddy, S/o. T.Rami Reddy, Hindu, aged about 62 years, Business, residing at D.No.6/221 (now D.No.42/221), Sankarapuram, Kadapa City.

...Defendants

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 08.04.2024 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
B.SYAM SUNDER
Advocate for Plaintiff,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 1070/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Senior Manager, Kadapa Main Branch, Kadapa. **...Plaintiff**

Vs

Ram Singh, S/o Late Gulab Singh, aged about 47 years, Mahendra Marketing Business, residing at D.No.19/181, Palempapaiah Street, Kadapa City, New residing at D.No.13/435-1, Peerdos Complex, near Kailas Press, Muni Rao Street, Kadapa City.

...Defendant

NOTICE TO DEFENDANT

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 08.04.2024 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
B.SYAM SUNDER
Advocate for Plaintiff,
KADAPA.

Notice
IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 76 / 2024

Between:
Kurra@Korra Haneep@Haneef being minor rep by his father Kurra@Korra Hajarath ... Petitioner
And
Seelam Dileep & Others ...Respondents

To,
R-2: Sanga Abhimanyudu, S/o.Subbarayudu, R/o.Door No.2/1004, Nehru Nagar, Kadapa, Near Masjid, Kadapa, YSR Kadapa (Dist)-516001
(Owner of the Ashok Leyland Bearing No: AP 04 TW 3144)

పై నెంబరు O.P లోని పిటీషనర్ యాక్షిడెంట్ లో తనకు కలిగిన గాయలకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 22-05-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 22-05-2024

K.V.రమణా రెడ్డి,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 75 / 2024

Between:
Kurra@Korra Hajarath ...Petitioner
And
Seelam Dileep & Others ...Respondents

To,
R-2: Sanga Abhimanyudu, S/o.Subbarayudu, R/o.Door No.2/1004, Nehru Nagar, Kadapa, Near Masjid, Kadapa, YSR Kadapa (Dist)-516001
(Owner of the Ashok Leyland Bearing No: AP 04 TW 3144)

పై నెంబరు O.P లోని పిటీషనర్ యాక్షిడెంట్ లో తనకు కలిగిన గాయలకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P లో2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 22-05-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 22-05-2024

K.V.రమణా రెడ్డి,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 479/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Kadapa Police Line Branch, Kadapa.

...Plaintiff

Vs

1. Kommalapati Bhaskar, S/o. Late K.Subbarayudu, Hindu, aged about 46 years, Business, residing at D.No.1274-1, Sionpuram, Kadapa city.
2. M.Mariyamma, W/o. M.Pushpa Raju, Hindu, aged about 46 years, Business, residing at D.No. 1274-1, Sionpuram, Kadapa City.

...Defendants

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 08.04.2024 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
B.SYAM SUNDER
Advocate for Plaintiff,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 1074/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Chief Manager, Jayanagar Colony Branch, Kadapa. **...Plaintiff**

Vs

Kunepati Ramanjanamma@Pathuri Ramanjanamma, W/o Penchalaiah, Hindu, aged about 48 years, Business, residing at D.No.16/26, Gajula Street, Machupalli Bus stop, Kadapa City, having died her legal representative daughter i.e.1st defendant.
1. Pathuri Chaithanya, W/o S.Aswartha Reddy, Hindu, aged about 22 years, Business, residing at D.No.16/26, Gajula Street, D.C.Road, Masapeta, Kadapa City.
2. Arava Raja, S/o. A.Venkata Subbaiah, Hindu, aged about 46 years, Business, residing at D.No.4/29, Malapalli Village, Sidhout Mandal, Kadapa District. **...Defendants**

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 08.04.2024 at 10.30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
B.SYAM SUNDER
Advocate for Plaintiff,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE : KADAPA.
O.S.No. 361/2023

Gangireddygari Shanthamma, W/o Raja Sekhar Reddy, Chinnakampalli(V), C.K.Dinne Mandal, Kadapa District. **...Plaintiff**

Vs

D.11. Pushpagiri Rajith Kumar, S/o. Bhaskaraiah, aged about 39 years, Agriculturist, R/at. D.No. 97/181, Near Railway Station Gate, Utukuru Village, C.K.Dinne Mandal, Kadapa District.

...Defendant No.11.

SUMMON TO 11th DEFENDANT

Whereas the above petitioner filed the above case against you and others for Permanent Injuction to the land Ac.3.82 cents in Sy.No.255/1 in Chinnakampalli Village, Ippapenta Panchayath, C.K.Dinne Mandal, Kadapa District. Further the plaintiff filed I.A.No.305/2023 and I.A.No. 306/2023 in the above suit filed for injuction. The Hon'ble Court is hereby summoned and order notice to the respondent/defendant No.11 for appearance in the above Court by person or a Pleader on 16/04/2024 10.30 A.M. to answer the same, failing which the above case and two injunction petition will be disposed of exparte.

//By Order of the Court//
L.RAMA SANJEEVA REDDY
Advocate for Plaintiff,
KADAPA.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 323/2022

Vallamkondu Vamsidhar, S/o V.Satyanarayana, 43 Years, Employee, D.No.3/966, YMR Colony, Proddatur-516360.

...Plaintiff

Vs

Kutturu Chinna Venkata Subbaiah, S/o Chinna Pullaiah @ Chinna Pullanna, Died his L.Rs.Defendant No.1to3.
1. Kutturu Rama Devi, W/o Late Kutturu Chinna Venkata Subbaiah, 44 years, Housewife
2. Kutturu Sumanth, S/o Late Kutturu Chinna Venkata Subbaiah, 26 years,
3. Kutturu Sujeeth, Late Kutturu Chinna Venkata Subbaiah, 22 years

All the Defendnats are residing at D.No.8/559, Giddangi Street, Proddatur Town-516360.

...Defendants

దావా సమన్, నోటీసు

పై నెంబర్ దావాను ప్రతివాదులు పైన దావా రికవరికి గాను దావా దాఖలు చేయడమైనది. దావా కాలంలో I.A.No.447/22 గా Attachment Petition దాఖలు చేయడమైనది. దావాలో మరియు పిటిషన్ ప్రతివాదులు, రెస్పాండెంట్లు అయిన మీరు పై కోర్టులో 15/4/2024వ తేదీన ఉదయం 10.30ని॥లకు మీరు గాని, మీ తరపున వకీలు గారు గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీ పైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 15/4/2024

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.సెల్ : **9849226642.**